# అర్ధాంగితో అగచాట్లు!

రచన :
''ఆరిపాక''

నాకు పెళ్ళికాకముందు ఆడవాళ్ళంటే ఎంతో సద్భావం మనసులోవుండేది. వాళ్ళకున్న ఓర్పు, బంధు మిత్రాదులయందు ఆప్యాయత, కుటుంబంయొక్క బాధ్య తలను చక్కగా నిర్వహిస్తారని ఎంతో ప్రసంసేవాడ్ని.

ఎలాగయితే నేం! నా పెళ్ళి 1955వ సంవత్సరంలో ఒక మంచి శుభ ముహూర్తాన అందాల అతివ సరోజతో వైభవంగా జరిగిపోయింది. తొలిరోజుల్లో సరోజఅంటే నాకు మహా ప్రేమగావుండేది. ఆమెని విడచి ఆఫీసుకు వెళ్ళడమే బహుకష్టంగావుండేది. ఉదయం 8 గం॥ నుంచి, సాయంత్రం 5 వరకు ఆఫీస్ వర్కు చేయడంతో వుండిపోవడం బాధగావుండేది; ఎంతట ఇల్లుచేరుకొని సరోజతో సరదాగా కాలక్షేపంచేద్దామా అనిపించేది, బొట్లుటకటకలశబ్ధం మెట్లమీదనుంచి వినడంతో సరోజ నవ్వుతూ, చల్లని చూపులతో నాకు ఎదురయేది,

ఇక ఆదివారంనాడు ఇంట్లోంచి కదల బుద్దిపుట్టేది కాదు - గ్రామ్‌ఫోన్ వేసుకొని కూర్చునేవాడ్ని. వంట కార్యక్రమం పూర్తయేక,- కొత్త చీరకట్టుకొని మాసరోజ నా ప్రక్కక కూర్చునేది. రికార్డుల తీయని సంగీతం వింటూ, పేకాట ఆడుతుండే వాళ్ళం, మాహృదయాలు, శరీరాలు ఏకమై ఆనందాబ్ధిలో నోలలాడేవి. భార్యలేని వ్యక్తి బండరాయితో సమానమనిపించేది ఆరోజుల్లో.

అవి అన్నీతలచుకుంటే యిప్పుడు - ఆనాటి అభి ప్రాయలన్నీ అర్థంలేని వ్యర్థప్రసంగంగా అనిపిస్తుంది స్త్రీ అంటే అదోవిధమైన దురభిప్రాయం ఏర్పడిందిప్పుడు. ఈ రెండు సంవత్సరాలలో ఇంత మార్పునాలో కలగడం మీకు చాలా ఆశ్చర్యంగా వుండొచ్చు! ఈ మార్పుకి కొన్ని కారణాలు లేకపోలేదు!

గత సంవత్సరంలో సంక్రాంతికి మా అర్థాంగి, నేనూ మా అత్తవారింటికి వెళ్ళేం. అక్కడనుంచి కులాసాగా, వివిధరకాల విందులతోజరిగింది. అక్కడికి మాతోటి అల్లుళ్ళు, వదినలు, కూడా హాజరయేరు. వాళ్ళంతా రావడమే, మా భార్యా భర్తల్లో మొదటిసారిగా కయ్యం వచ్చింది. ''చూచేరా! మాతోటి అక్కలు ఎన్ని నగలతో తులతూగుతున్నారో, ప్రతీనెలకి చీరలు, రవికల గుడ్డలు కొంటూనేవుంటారట వాళ్ళ భరలు. అంతే కాకుండా, మిగిలిన డబ్బంతా వాళ్ళకేయిచ్చేస్తారట. మీరు జీతం అందుకొని మీరే ఖర్చు పెట్టుకుంటారుగాని, ఒక నెలలోనయినా నాకు ఏదికొని తెచ్చేరో చెప్పండి. తోటి వారిలో నేనే అధ్వాన్నస్థితిలోవున్నాను'' గాద్గదిక స్వరంతో ధీర్ఘంగా ఉపన్యసించింది. ఈ మాటలు రాత్రి పడక గదిలో అంది కొబట్టి ఎవరూవినలేదు! అయి నప్పటికి ఇంత సహధర్మచారిణి అయిన సరోజ ఈమాటలు అనడం, నాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించిది. ''అయినా- నీ కిప్పుడేం లోటువచ్చింది'' అని మాత్రం అనగలిగేను. ''లోటుకేముంది, సాటివారిలో తలదించుకున్నట్టుంది'' అంది విచారవదనంతో. దానికి నేనేమి సమాదానం చెప్పలేమ,

అప్పటినుంచి మా ఆవిడకి, నాకు ఏదోవిషయం మీద చిలిపికయ్యాలాడుకుంటునే వున్నాం. విడుదలయిన ప్రతీ తెలుగు సినీమాకి తీసుకెళ్ళమని వేధిస్తుంది. కాదంటే మూతిముడుచుకొని - ఆ రాత్రి వంటచేయడం మానేసి పడుకుంటుంది. ఈ విధంగా 3 సార్లు చేసేసరికి - నాలో ఓర్పు నశించి పట్టరానికోపోద్రేకంతో సరోజ చెంపమీద చడేల్ మనిపించేను, దవడతడుముకొని ఏడుస్తూ కూర్చొంది. ఆకలితో కడుపు మాడుతుంటే అర్థాంగి అన్నం పెట్టకపోతే ఎంత కష్టంగా వుంటుందో మీకు మాత్రం తెలీదూ! ఆ రోజు ఆడవాళ్ళకి ఎలాబుద్దిపుడితే అలాగేగాని - చెప్పినట్లు నడచుకోరని గ్రహించగలిగేను, భర్త చెప్పినట్లు భార్యనడుచుకోపోతే ఎలాసహించడం??

ఇప్పుడు ఆదివారం అంటేనే భయంగావుంది. ఇది

వరకు లాగ రోజుల్లా ఇంట్లో వుండడంలేదు. వున్నం తలో ఏదో బాధగావుంటుంది.

ఏదో సాకుతో జణజణలాడుతానే వుంటుంది. నేచెప్పినట్లు చెయ్యడం మానేసింది. పైగాధీమాగా జవాబులు చెప్పడం కూడాను. అలాంటప్పుడు నేను సరోజకి రెండు తగల్నివ్వడం మామూలయిపోయింది.

ఈ మధ్యనే ఇరుగుపొరుగు ''ఆడమంద''తో ఆవిడ కూడా కలసిపోయింది. నేను ఆఫీస్‌కి వెళ్ళేక వాళ్ళతో బాతాఖానీ కొట్టడం ఎంతో కష్టపడిపోతున్నట్టు వాళ్ళకు తనకధ చెప్పుకోవడం పరిపాటయింది. ఈ సంగతి మొదట్లో నాకు తెలీనేతెలీదు. మొన్న మావీధిలో మిత్రుడు ఒక కనిపించి, ''ఏంరా! మీ ఆవిడని నానా అగచాట్లు పెడ్తున్నావట. ఇంటికి వేళకిరావడం లేదట. ఆమెపై చెయ్యిచేసుకుంటున్నావట. నిజమేనా?'' అని నన్ను నిలదీసి ప్రశ్నించేడు. ఆమాటలు వింటుంటే సరోజపై కోపం కలిగించేయి. అయినా మిత్రునితో నవ్వుతూ, ''బ్రదర్! ఆడాళ్ళసంగతి నీకుతెలీదూ! గోరంతకి కొండంతగాచేసి వీధులలో పెడ్డం వాళ్ళదిన చర్యలలో ఒకటి. స్త్రీ బుద్ధి ప్రళయాంతకం అని పెద్దలు వూరకే అన్నారా! ఇంటిగుట్టు రచ్చకెక్కిస్తున్న ఆడది అదీ ఒక ఇల్లాలేనా? ''వుండు ఇవాళ దానిపని పడతాను.'' అని, గబగబ కోపోద్రేకంతో ఇంటికి బయలుదేరేను.

ఇంట్లో అడుగెట్టేసరికి ''అమ్మోయి ; బాబోయ్. తల పడిపోతుంది. ఏంచేసేది'' అనే మూలుగు వినబడింది. మంచం మీద అటూ - ఇటూ దొర్లుతూ రొప్పుతూ రోదన చేస్తుంది తలనొప్పితో సరోజ. ఇంత కోపంతోవున్న. నాలో కోపం అంతా ఆమెబాధ చూచేక అంతమయింది.

ENJOY BY SMOKING THE GREAT
3 HORSE BEEDIES

3 గుఱ్ఱపు మార్కు

శ్రేష్ఠమైన పొగాకుతో తయారు కాబడిన 3 గుఱ్ఱముల బీడీలను కాలాది కాలమునుంచి వాడుతూ, మన ఆంధ్రరాష్ట్రములో లక్షలాది ప్రజలు ఆనందమును, ఉత్సాహమును పొందుచున్నారు. శ్రేష్ఠమైన 3 గుఱ్ఱముల బీడీలతో ఇతర రకముల బీడీలను, విలువైన సిగరెట్లను పరీక్షించిన వాటి విలువ మీకే తెలియును.

3 గుఱ్ఱముల బీడి కంపెనీ,
విజయనగరం సిటీ

3 HORSE BEEDI COMPANY, VIZIANAGARAM CITY
Telegram: THREE HORSE Telephone: 6

"ఎవరిచేతయినా అనాసినో,ఆస్ప్రి అయిన తెప్పించు కొని కాఫీత్రాగలేక పోయావా? కొంత బాధ తగ్గును." అన్నాను.

"తెచ్చేవారెవరయినావుంటేనా? పక్కింటవారి పిల్లలు సినీమాకి వెళ్ళిపోయారు. ఇంకెవరిచేత తెప్పించేంది!" అంటదినస్వరంతో నేనే ప్లాస్కు పట్టుకెళ్ళి కాఫీ, అనాసిన్ పట్టుకొచ్చి ఇచ్చేను.

"సరూ! నీవు యింటిగుట్టు రచ్చకెక్కించడం ఏమైనా బావుందా? త్రోవలో ఒక మిత్రుడు కనిపించి నిన్ను నానాయాతనలు పెడుతున్నానని, విన్నానని, నన్ను మందలించేడు. నేనేదో నేరంచేసినట్టు. ఏదోగుట్టుగా చేసుకుంటున్న మన కాపురాన్ని వీధిపెట్టుకుంటే ఏమయినా లాభంవుందా! ఇలా చెప్పుకున్నందువల్ల నలుగురిలో నగుబాటు కావడం తప్ప - ఏం ప్రయోజనం లేదు. ఈ విషయాన్ని నివ్వు బాగా అర్ధంచేసుకో!" అన్నాను కోపాన్ని దిగమ్రింగుతూ.

సరోజ దానికేమీ సమాధానం చెప్పలేదు ఆవిషయాన్ని అంతనిగ్గదీసి నేనూ అడగలేదు. ఆరాత్రివంట బాధ్యత నా నెత్తినపడింది. అన్నం వార్చబోయి చెయ్యికాల్చుకున్నాను; అరటికాయలు తరగబోయి వేలుకోసుకున్నాను. ఏమని చెప్పేది నా పరిస్థితి!!!

* * *

ఆ రోజు ఘస్టుతారీఖు. జీతం అందుకొనిబట్టలషాపుకి వెళ్ళి ఒక గజం నాకునచ్చిన రవికెల గుడ్డకొన్నాను; సరోజ సంతోషిస్తుందని, ఎంత ఉత్సాహంతో పట్టుకెళ్ళేనో - అంత నిస్పృహకలిగింది. "ఈజేగురురంగు గుడ్డ నావంటికి ఏంబావుంటుంది, తేగాతేగా ఎలాంటి గుడ్డతెచ్చేరు. ఆమాత్రందానికి తేకపోతే ఏ(వి?" అంది సూటిగా. ఇంకనేను జవాబివ్వలేదు; అనవసరంగా మాటకి మాటకి పెచ్చిపోయి అల్లర్లు తెచ్చుకోవడం నాకిష్టం లేక.

నరోజ సంతృప్తికోసం జీతం అంతా ఆమెచేతికే ఇద్దామనుకున్నాను. కాని, మరొకరు ఇంటిసామాన్లు తెచ్చేవారు లేరాయె! ఆ పాటికి దానికి ఇచ్చినా, ఇవ్వక పోయినా ఒకటే! తన అక్క - భర్తలు, భార్యలచేతిలో పోస్తున్నారు, నాకు ఆ అదృష్టంలేదని సరోజ తలపోయడం తప్ప ఆంతకంటే ఆందులో మరే ఉద్దేశ్యం లేదనిపించింది.

సరోజకి మొదట్లో నాపై ఉన్న ప్రేమంతా ఏమయి పోయిందని పరిపరి విధాలుగా నిచారించేను మనసులో.

(తరువాయి 48వ పేజీలో)

మహత్తరమైన దీపావళి శుభసమయంలో మా హృదయపూర్వకమైన అభివాదనములు!!

నరసూస్ ఎలక్ట్రో డైమండ్స్

నమ్మకమైన సీలు వేసిన ప్యాకెట్టులలో దొరుకును! వివరములకు వ్రాయండి.

తయారుచేయువారు:

పి. ఎన్. లక్ష్మీనరసింహా శెట్టి

90. జాఫర్‌సా వీధి, (తపాలు పెట్టె నెం. 404) తిరుచిరాపల్ళి-8.

(18వ పేజీ తరువాయి)

పోనీ తనయిష్టమొచ్చిన బట్టలు, వగైరాకొనాలంటే నా జీతం చాలా తక్కువ. తెచ్చే 80 రూ॥ లో ఇంటి అద్దె; సంసారపు ఖర్చులకి బటాబటిగా సరిపోతుంది. పెళ్ళానికి తనభర్త తనమాటనింటేనే మొగుడు, లేకపోతే యముడు. ఇలావుంది ఈరోజుల్లో ఆడాళ్ళసంగతి.

నూటికి తొంబయిమంది ఆడాళ్ళు. తమ భర్తల పరిస్థితులను అర్థంచేసుకోకుండా నోటికివచ్చినట్టు వాగడం. తమ ఆభిలాషలు, కోరికలు తీర్చలేవని భర్తలని చులకనగా చూడ్డం పరిపాటయిపోయింది. భార్యదృష్టిలో భర్తలోకువయ్యేడంటే అతని మనస్సు ఎంత బాధపడుతుంది!! అందుచేతనే భార్యలమీద మక్కువపోయి భర్తలు పరస్త్రీలను చేబడుతుంటారు. అనేకసంసారాలు ఆడాళ్ళ అల్లర్లతో ఆవిచిన్నం అయ్యేయి,

మావాళ్ళంతా పల్లెటూరులో వున్నారు కాబట్టి సరిపోయింది. వాళ్ళు ఇక్కడేవుంటే ఇంకా ఎన్ని చికాకులు వచ్చునో! అంతవరకు నేనుధన్యుణ్ణే!

నేను 6 మాసాలలో తండ్రినికాబోతున్నాని, సరోజ సిగ్గుతో తలవంచుకొని నవ్వుతూ చెప్పింది నిన్నరాత్రి. ఆమాటికి సంతోషించడానికి బదులు - విచారించవలసి వచ్చింది. ఇప్పుడే జీతం చాలక సరోజకోర్కెలను తీర్చలేకపోతుంటే - కడుపుతో ఉన్న మారాణి తీయని కోర్కెలు ఎలా తీర్చగలనా అని సంధిగ్ధం పడవలసి వచ్చింది నాబ్రెయిన్! ఏదయినా తెమ్మని అంటే ఇక మీదట అప్పుచేసయినా తెచ్చి ఇవ్వాలి. లేకపోతే నా పరువు ప్రతిష్ఠలు పూర్తిగారోడ్డు కెక్కక మానవు. ఈ 6 మాసాలు గడిస్తే కొడుకో కూతురోపుడితే "బారసాల మహోత్సవం." పురిటిపాపకయినా ఖర్చులు వగైరా తలంచుకుంటే నా బుర్ర గిర్రున బొంగరం లాగ తిరుగుతుంది. భవిష్యత్తు తలచుకుంటే - ఇప్పుడు పరిస్థితే ఎంతో మేలనిపిస్తుంది.

ఎన్ని కష్టాలొచ్చినా అర్ధాంగి భర్తకి అండగావుంటె ఆనందంగా కాలం వెళ్ళబుచ్చవచ్చు. కాని భర్తలను చులకనగా చూసే భార్యలతో చికాకులగురించి మళ్ళీ వేరే చెప్పాలా??



విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "కుటుంబ గౌరవం"లో పద్మనాభం, రాజనాల, బాలకృష్ణ.